ప్రజాశక్తి

బుధవారం 30 ఆగష్టు 2023 | 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

నిరుపేదల

సొంతింటి కల నెరవేరింది..

- సెప్టెంబర్ 10న సామూహికంగా జగనన్న కాలనీల ప్రారంభోత్సవం
- హౌసింగ్ జెఎండి శివప్రసాద్ వెల్లడి

ప్రజాశక్తి-వేటపాలెం

జగనన్న కాలనీలతో నిరుపేదల సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర హౌసింగ్ జెఎండీ ఎం.శివప్రసాద్ అన్నారు. 'నవరత్నాలు.. పేదలందరికీ ఇళ్లు' కార్యక్రమంలో భాగంగా వేటపాలెం మండల పరిధిలోని కొనిచేటి నగర్-2లో నిర్మాణంలో ఉన్న కాలనీని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. 11 లక్షల ఇళ్లు మంచి ప్రోగ్రెస్ దశలో ఉన్నాయన్నారు. స్టేట్ మొత్తం మీద ఐదు లక్షల ఇళ్లు కంప్లీట్ అయ్యాయని పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలో 31 వేల గహాలు శాంక్షన్ అయ్యాయని చెప్పారు. 11,400 గృహాలు పూర్తయ్యాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ద్వారా సెప్టెంబర్ 10వ తేదీన వర్చువల్ పద్ధతిలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. బాపట్ల జిల్లాలో వేటపాలెం మండలం, కొణిజేటి నగర్ కాలనీ ప్రారంభోత్సవానికి కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశాల మేరకు అధికారులు సిద్ధం చేశారన్నారు. మొత్తం 283 ఇళ్లకు 203 గృహాలు పూర్తయ్యాయని చెప్పారు. దాదాపు ఆరున్నర లక్షల రూపాయలతో కాలనీ ఆర్చి నిర్మాణం సోమవారం స్లాబ్ పోశారని తెలిపారు. ప్రతి గృహానికీ ఎలక్ట్రికల్, వాటర్ ఇంకుడు గుంటల సదుపాయాలను కల్పించినట్లు ▶ 2లో



లబ్ధిదారులతో మాట్లాడుతున్న జెఎండి శివప్రసాద్

విజయసాయిరెడ్డి పర్యటన వాయిదా

8లో ▲

ప్రజలపై భారాలకు వ్యతిరేకంగా..

నేటి నుంచి సిపిఎం సమరభేరి

- వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా ఈ నెల 30 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు సిపిఎం ఆధ్వ ర్యంలో సమర భేరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ తెలి పారు. సమరభేరి కార్యక్రమానికి సంబం ధించిన కరపత్రాలను, వాల్‌పోస్టర్లను మంగళ వారం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, షేక్ మాబు, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావుతో కలిసి ఆయన స్థానిక సుందరయ్య భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీ పోస్టులు భర్తీ చేయకుండా నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నాయన్నారు. ఉపాధిని పెంచేందుకు ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాలని, పరిశ్రమలను నెలకొల్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రకరకాల పేర్లతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతుందని విమర్శించారు. విద్యుత్త్ భారాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలను పట్టిపీడిస్తున్న ధరలు, నిరుద్యోగం, విద్యుత్ భారాలపై సమర భేరి పేరుతో సిపిఎం నిరసన ఉద్యమం నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగా సెప్టెంబర్ 1న విద్యుత్ భారాలపై సచివాల యాల వద్ద నిరసనలు, సెప్టెంబర్ 3న నిరు ద్యోగ సమస్యను పరిష్కరించాలని రౌండ్ టేబుల్ సమావేశాలు, సెప్టెంబర్ 4న పట్టణ, మండల కేంద్రాలలో ధరల భారాలకు వ్యతిరేకంగా ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



వాల్‌పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు



బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న 'మోడీ'

మెయిన్ 6లో ▲

సిఐతో పాటు ఐదుగురు ఎస్ఐలపై ప్రైవేటు కేసు

తెనాలి కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన టిడిపి నాయకుడు బాలకోటిరెడ్డి

ప్రజాశక్తి-తెనాలి

కుటుంబ వివాదంలో తలదూర్చి, ఉద్దేశపూరకంగా కొట్టి, వేధించిన ఘటనలో ఆరుగురు పోలీసు అధికారులపై తెనాలి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలైంది. బాపట్ల జిల్లా చుండూరు సిఐ, మరో ఐదుగురు ఎస్ఐలపై బాపట్ల జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బాలకోటిరెడ్డి తెనాలి రెండవ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేశాడు. చుండూరు సిఐ రాజమోహన్, ఎస్ఐ నవీన్‌కుమార్, అమృతలూరు ఎస్ఐ సురేష్, కొల్లూరు ఎస్ఐ రాజ్యలక్ష్మి, భట్టిప్రోలు ఎస్ఐ చంద్రశేఖర్, నగర్ ఎస్ఐ రామకృష్ణపై కేసు నమోదుకు బాలకోటిరెడ్డి పిటీషన్ దాఖలు చేశాడు. కుటుంబ గొడవల ఈనేపథ్యంలో బాలకోటిరెడ్డిపై పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. రౌడీషీట్ కూడా ఓపెన్ చేశారు. దానిపై బాలకోటిరెడ్డి హైకోర్టులో సవాలు చేయటంతో కోర్టు 2020 ఆగస్టులో అతనిపై రౌడీషీట్ కొట్టి వేసింది. గతనెల 2న మంగళగిరిలో బాలకోటిరెడ్డిని అమృతలూరు ఎస్ఐ అడ్డగించాడు. అనంతరం బలవంతంగా జీపులో ఎక్కించారు. అక్కడి నుంచి భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదే రోజు రాత్రి చుండూరు ఎస్ఐ అక్కడికి చేరుకుని కొల్లూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. చుండూరు సిఐ రాజమోహన్ అక్కడికి చేరుకుని ఓ గదిలో బాలకోటిరెడ్డిని నిర్బంధించి, మానసికంగా, శారీరకంగా వేధించాడు. మరుసటి రోజు ఉదయం కొల్లూరు నుంచి నగరం పోలీస్ స్టేషన్‌కు తరలించి, అక్కడ కూడా బాలకోటిరెడ్డిని చుండూరు సిఐ హింసించారు. రెండు రోజులుగా బాలకోటిరెడ్డి ఆచూకీ తెలియకపోవటంతో, ఆయన తండ్రి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు జోక్యంతో స్పందించిన పోలీసులు అతనిపై కేసు నమోదైందని కోర్టుకు తెలిపి, అతనిని తెనాలి రెండవ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచారు. మేజిస్ట్రేట్ ముందు బాలకోటిరెడ్డి విషయం మొత్తం వివరించారు. ఈమేరకు తెనాలి రెండవ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

పోలీసులపై ఆరోపణలు అవాస్తవం
రాజమోహన్, సిఐ, చుండూరు

ఈ ఘటనపై సిఐ రాజమోహన్ వివరణ కోరగా బాలకోటిరెడ్డిపై అతని నాయనమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, ఆ కేసులో మొత్తం ఆరుగురు నిందితులుగా ఉన్నారన్నారు. ఈ కేసులో బాటకోటిరెడ్డితో పాటు మరో నిందితుడిని అరెస్ట్ చేశామని, నెలరోజులు జైల్లో ఉన్నారన్నారు. మిగిలిన వారు యాంటిసిపేటరీ బెయిల్‌పై ఉన్నారన్నారు. పోలీసులు ఉద్దేశపూరకంగా వేధించార నటంలో వాస్తవం లేదని కొట్టిపారేశారు.

వైఎస్ఆర్ వర్ధంతిని జయప్రదం చేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

వచ్చేనెల 2న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి జయప్రదం చేయాలని ఎంపిపి నలమలపు అంజమ్మ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో వర్ధంతి నిర్వహణపై మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని సేవా కార్యక్రమాలతో రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి నిర్వహించాలన్నారు. సెప్టెంబర్ 2న నాగులుప్పలపాడు బస్టాండు కూడలిలోని ఉన్న వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపిపి క్యాంపు కార్యాలయంలో రక్తదానం,వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. వద్ధాశ్రమంలోని వృద్ధులకు సాయం అందించనున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఎంపిపి కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్‌క్యాప్ రాష్ట్ర డైరెక్టరు కంచర్ల సుధాకర్ , పోలినేని కోటేశ్వరరావు, మద్దిసాని నాగేశ్వరరావు, బాలకష్ణ ,జెట్టి శ్రీను, కాట్రగడ్డ శ్రీను,తోకల శ్రీను, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెత్తసేకరణను పరిశీలిస్తున్న కమిషనర్

చెత్త సేకరణ పరిశీలన

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఇళ్లనుంచి చెత్తను మూడు బుట్టల విధానంలో సేకరించాలని శానిటరీ సిబ్బందికి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు సూచించారు. పారిశుధ్య పనులు పర్యవేక్షణలో భాగంగా నగరంలోని కొత్త కూరగాయాల మార్కెట్, వంటవారికాలనీ, ఎకలవ్యనగర్ ప్రాంతాలలో కమిషనర్ మంగళవారం పర్యటించారు.క్లాప్ ఆటోల ద్వారా చెత్త సేకరిస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. ప్రజలు చెత్తను ఆటోలకు అందించేటప్పుడే తడిచెత్త, పొడిచెత్త, హనికార చెత్తను విభజించి మూడు బుట్టల విధానంలో అందించాలని సూచించారు. చెత్తను వేరు చేసి ఆటోలకు ఇచ్చేట్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చెత్తను వేరు చేసి ఇవ్వడం ద్వారా దాని నిర్వహణ, రీ సైక్లింగ్ సులువుగా ఉంటుందన్నారు. వీధులను శుభ్రంగా ఉంచాలని, మురుగు కాల్వల్లో వ్యర్థాలను తొలగించి, మురుగునీరు సక్రమంగా పారే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్లాప్ యూజర్ ఛార్జీలు నూరు శాతం వసూలు చేయాలన్నారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ బేతంశెట్టి శైలజ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ బాబ్జీ తదితరులు ఉన్నారు.

పొగాకు చూర కిలో రూ.209

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక కొండపి రోడ్డులోని పొగాకు బోర్డులో మంగళవారం కిలో చూర పొగాకు రూ.209 పలికింది. పొందూరు, ఎం. నిడమలూరు, తూర్పునాయుడుపాలెం గ్రామాలకు చెందిన రైతులు 734 చూర బేళ్లు అమ్మకానికి తెచ్చారు. అందులో 715 బేళ్లు అమ్ముడు పోయాయి. చూర పొగాకు కిలో అత్యధిక ధర రూ.209, అత్యల్ప ధర రూ.51 పలకగా, సరాసరి ధర రూ.139.12 పైసలు పలికినట్లు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు.

ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షను విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని ఎపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు తోట శ్రీనివాసులు, నంద్‌బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్‌లు మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. వైనాట్ ఒపిఎస్ పేరుతో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం వెంటనే సిపిఎస్‌ను రద్దు చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా పాత పెన్షను విధానాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.

నిరుపేదల సొంతింటి కల నెరవేరింది

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. కాలనీలో రోడ్లలో నిర్మాణం కూడా చేపట్టి సెప్టెంబర్ 10వ తేదీన ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కాలనీలో లబ్ధిదారులు బట్టలు నేయటానికి మగ్గాలు సైతం పెట్టుకొని ఉండటం తనకు చాలా ఆనందం కలిగించిందన్నారు. లబ్ధిదారులతో మాట్లాడితే ఇంటి బాడుగ తప్పిందని, సొంతింటి కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. హౌసింగ్ పీడీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇతర అధికారులందరూ ఎంతో కష్టపడి కాలనీ నిర్మాణానికి కృషి చేయటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఇ స్వర్ణ శేషయ్య, హౌసింగ్ ఏఈలు సుబ్బారావు, బాషా, శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ ఏడీ ఇ.శ్రీనివాసరావు, ఎనర్జీఎస్ ఏపీవో దాసు,. ఎపిఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు పారిశుధ్య కార్మికుల వినతి

ప్రజాశక్తి-దర్శి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

పారిశుధ్య కార్మికులకు గ్రామ పంచాయతీలతో సంబంధం లేకుండా ప్రభుత్వమే వేతనాలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్‌కు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే మద్దిశెట్టి మాట్లాడుతూ జిల్లా పంచాయతీ అధికారులు, ఎంపిడిఒతో మాట్లాడి పారిశుధ్య కార్మికులకు నెలనెలా జీతాలు ఇచ్చేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న వేత నాలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా కార్మికులకు అలవెన్స్, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటయ్య, తిరుపతమ్మ, నాంచారయ్య, చలమయ్య, శ్రీనివాసరావు, లాజర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-దర్శి

కాంగ్రెస్‌లో సమన్వయకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సూధాకరరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్లూరి కొండారెడ్డి అధ్యక్షతన అన్ని మండలాల సమన్వయకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు అన్నివిధాలుగా విఫలమయ్యాయని 2024లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నా పుల్లారెడ్డి, పౌలేసు, రమణారెడ్డి, కోటయ్య, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

వాహన ఆపరేటర్ల, ఎండియుల ధర్నా

ప్రజాశక్తి-తర్లుపాడు

30 నెలలుగా ఇంటింటికి నిత్యవసర సరుకులు అందించే ఎండియు వ్యవస్థకు సరైన జీతాలు ఇవ్వవకపోడంతో మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద రేషన్ పంపిణీ వాహన ఆపరేటర్ల, యూనియన్ సభ్యులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు యూనియన్ సభ్యులు, ఆపరేటర్లు మాట్లాడుతూ జీతాలు సరిగ్గా ఇవ్వట్లేదని, ప్రజాపంపిణీ వ్యవస్థ మీద తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడిందని, సర్వర్ సమస్యల వల్ల పంపిణీ ఆలస్యమై చాలామంది కార్డుదారులకు రేషన్ సరుకులు అందించలేకపోతున్నామన్నారు. ఈ కారణం చేత ఎండియు ఆపరేటర్లపైన, హెల్పర్ల పైన దాడులకు దిగుతున్నారని తెలిపారు. అంతే కాకుండా ఇప్పుడు ఇస్తున్నటువంటి జీతం నుంచి అదనంగా హెల్పర్లకు రూ.7



డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

నుంచి రూ.9 వేల వరకు ఇస్తున్నామని, ఇలా ఇచ్చుకుంటూ పోతే చివరికి తమకు ఏం మిగలడంలేదని ఆవేదన వ్యక్తపరిచారు. జగనన్న గోరుముద్ద, అంగన్‌వాడి కేంద్రాలకు రేషన్ బండ్ల ద్వారా సరుకులు పంపిణీ చేస్తున్నందుకు బస్తాకు రూ.10 రూపాయలు ఇస్తున్నారని, అది ఏమాత్రం పెట్రోల్ ఖర్చులకు కూడా సరిపోవడం లేదన్నారు. ఇప్పుడు ఇస్తున్నటువంటి కమిషన్ను పెంచి డీలర్లకు ఇచ్చే విధంగా కేజీకి రూ.1 రూపాయి వంతున చెల్లించాలని కోరారు. స్టాక్, అన్ని షాప్స్‌కి ఒకేసారి రావట్లేదని, ఒకవేళ వచ్చిన ట్రక్షీట్‌లు డౌన్లోడ్ అవ్వక, వాటికి ప్రత్యేక టైం కేటాయించి, డిస్ట్రిబ్యూషన్ ఆపుకుని వెళ్లాల్సివస్తుందన్నారు. బ్యాంకు, ఇన్సూరెన్స్ కంపెనీ చేసిన తప్పుల కారణంగా మొబైల్ వాహనాలకు పెనాల్టీలు పడ్డాయని, ఈ అదనపు ఖర్చును ప్రభుత్వమే భరించి ఫిట్నెస్ సర్టిఫికెట్లను అందజేయలని తెలియజేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నాలో మండల ఎండియు ఆపరేటర్ల ప్రెసిడెంట్ గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ నాని, సునీల్, సభ్యులు పసల కష్ణ, యేసు రాజు, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



వాహనం ఢీకొని మృతిచెందిన అరికొండ బాలకృష్ణ

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పామూరు

గుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం జాతీయ రహదారి వద్ద చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్లితే పట్టణంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ఆరికొండ బాలక్రిష్ణ (35) బైక్ మీద గోపాలపురం నుంచి అత్తవారి ఊరు నెల్లూరు జిల్లా రొంపిచర్ల గ్రామానికి వెళుతున్నారు. గోపాలపురానికి 4 కిలోమీటర్లు దూరంలో జాతీయ రహదారి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో బాలక్రిష్ణ అక్కడక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారులు ఉన్నారు. ఎస్ఐ కె సురేష్‌యాదవ్, సిఐ కె. శ్రీనివాసరావులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

2న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గిద్దలూరు

వైయస్సార్ వర్ధంతి సందర్భంగా పట్టణంలో సెప్టెంబర్ 2వ తేదీన ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ నాయకులు చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధ్యులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కావున



చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి

ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలన్నారు. వైద్య పరీక్షల అనంతరం ఉచిత మందులు కూడా పంపిణి చేస్తారన్నారు. వైద్యశిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సదుపాయం కలిపించినట్లు తెలిపారు. ప్రజలు వైద్యశిబిరాన్ని వినియోగించుకోవాలని వైసీపీ నాయకులు చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి కోరారు.

పెన్ డౌన్ సమ్మెపై అర్జీ అందజేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్రంలో గవర్నమెంట్ రిజిస్ట్రేషన్ శాఖ దస్తాలేఖర్ల ప్రమేయం లేకుండా కక్షిదారులే నేరుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి నేరుగా దస్తావేజు రాసుకునే ప్రక్రియ ప్రైమ్ 2.0 అనే నూతన విధానాన్ని తీసుకురానుండడంతో దస్తావేజులు రాసుకునే కొన్ని లక్షల మంది లేఖరులు, డిటిపి ఆపరేటర్లు, స్టాంప్ వెండర్ల కుటుంబాలు రోడ్డున పడతాయని దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షులు యక్కలి బాల వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రైమ్ 2.0 అనే విధానం వల్ల అనేక సాంకేతిక సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పెన్‌డౌన్ సమ్మె నోటీస్ పత్రాన్ని సబ్ రిజిస్ట్రార్ జ్ఞాన సుందరరాజుకు అందజేశారు. ఈ



సబ్‌రిజిస్ట్రార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దస్తావేజు లేఖరులు

కార్యక్రమంలో దస్తావేజు లేఖరుల సంఘం నాయకలు తాళ్లపల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఊట్ల సుబ్బారావు, కుర్రా మల్లిఖార్జునరావు, యక్కలి ప్రసాద్, కొప్పర్తి కొండారెడ్డి, సయ్యద్ రెహమాన్, చక్కిలం నాగరాజు, లింగమల్లు రామచంద్రమూర్తి, స్టాంప్ వెండర్ దొంతా బాబురావు తదితరులు పాల్గొన్నారు.

బాలుడిపై మరో బాలుడు లైంగికదాడి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

బాలుడిపై మరో బాలుడు లైంగికదాడికి పాల్పడిన సంఘటన మండలంలోని కడపరాజుపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. కడపరాజుపల్లి గ్రామానికి చెందిన ఆరో తరగతి విద్యార్థిని అదే గ్రామానికి చెందిన బాలుడు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ విషయం గ్రామంలో తెలియడంతో బాలుడు పారిపోయాడు. యర్రగొండపాలెం సిఐ మారుతీకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై అంకమరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

గోడపత్రిక ఆవిష్కరణ

పామూరు : ఆగస్టు 30 నుంచి సెప్టెంబరు 4వ తేదీ వరకు జరుగు సమరభేరి కార్యక్రమంను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం పప్పు యంకోబురావు మీటింగ్ హాలులో గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సిపియం మండల కార్యదర్శి పి. మాల్యాద్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలన్నారు. నిరుద్యోగం, విద్యుత్ ఛార్జీలు, అధిక ధరలకు వ్యతిరేకంగా నేడు జీపు జాతా జరుగుతుందని మండల ప్రజలందరు సహకరించాలన్నారు. 4వ తేదీన తహశీల్దారు కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాబక్షు, పిచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, నరసింహులు, నాయబా, కాశిం సాహెబ్, భానుమతి, మదార్‌బీ, ఖాదరున్నీసా, అంజలి, రమీజ పాల్గొన్నారు.

నేడు గద్దర్ సంస్మరణ సభ

శింగరాయకొండ :శింగరాయకొండలోని రైల్వే రోడ్డులో బుధవారం సాయంత్రం గద్దర్ సంస్మరణ సభ జరుగుతుందని ఆ సభను విజయవంతం చేయాలని కోరుతూ జైభీమ్ నాయకులు మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రం ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి కొండలరావు, అల్లు వెంకటేశ్వర్లు, ఎస్కే సుల్తాన్, కె.నాంచార్లు తదితరులు పాల్గొన్నారు.

రెండు వేలిముద్రల విధానాన్ని తొలగించాలి



రాజీనామా పత్రం అందజేస్తున్న ఎండియు ఆపరేటర్లు

ప్రజాశక్తి-సీఎస్ పురంరూరల్

ఇంటింటికి రేషన్ పంపిణీ ప్రక్రియలో కార్డుదారుల నుంచి రెండు వేలి ముద్రలు తీసుకునే విధానాన్ని తొలగించాలని మండలంలోని ఎండిఎం ఆపరేటర్లు డిమాండ్ చేశారు. మండలంలోని ఎండిఎం ఆపరేటర్లు మంగళవారం తహసిల్దార్ షేక్ నాగుల్ మీరాను కలిసి వినతిపత్రం అందజేశారు. గత రెండు నెలలుగా రేషన్ కార్డుదారుల నుంచి రెండు వేలి ముద్రలు తీసుకోవాల్సి రావడం, సర్వ సమస్య కారణంగా పని ఒత్తిడి పెరిగి తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు వారు తెలిపారు. ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయకపోతే సెప్టెంబర్ 1 నుంచి విదులను నిర్వహించలేమని వారు స్పష్టం చేశారు. ఆ మేరకు తహశీల్దార్ నాగుల్‌మీరాకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లాకా వెంకటనారాయణ, మస్తాన్, సునీల్, జయపాల్, రహీం, చిన్న నారాయణ, మాల్యాద్రి, హరికష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎండియు ఆపరేటర్లు రాజీనామా

గిద్దలూరు రూరల్ : రేషన్ పంపిణీ వ్యవస్థలో డబుల్ తంబు సిస్టం సమస్యగా మారిందని సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి విధులకు హాజరు కాలేమని గిద్దలూరు మండల రేషన్ ఎండియు ఆపరేటర్లు డిప్యూటీ తహసిల్దార్ సుబ్బారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఎండియు అపరేటర్లు వైస్ ప్రెసిడెంట్ రమేష్ మాట్లాడుతూ ఇంటింటికి రేషన్ పంపిణీ చేస్తున్న సమయంలో జూలై, ఆగస్టు నెలల్లో ప్రతి కార్డు హోల్డర్ నుంచి రెండు సార్లు వేలిముద్రలు తీసుకోవడం, సర్వర్లు మొరాయించడంతో ప్రభుత్వం, ప్రజా పంపిణీ వ్యవస్థ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడిందన్నారు ఈ కారణాల చేత ఎండియు ఆపరేటర్లు హెల్పర్ల పైన దాడులు, దుర్భాషలాటలు జరుగుతున్నాయని అందుచేత రాజీనామా చేశామన్నారు.



కరపత్రాలను పంచుతున్న సిపిఎం నాయకులు

సిపిఎం ఆధ్వర్యంలో కరపత్ర ప్రచారం

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

నిరుద్యోగం, అధిక ధరలకు నిరసనగా సిపిఎం చేపట్టిన సమరభేరి కార్యక్రమంలో భాగంగా ఆపార్టీ శ్రీనివాసమహల్ జోన్ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం బిసి కాలనీ, కేశవరాజుకుంట ప్రాంతాలలో కరపత్ర ప్రచారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఒంగోలు నగర నాయకులు తంబి శ్రీనివాసులు, కె శ్యామ్, భవన్ నారాయణ, రవి, కె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు రుణాలు మంజూరు

ప్రజాశక్తి-కొండపి

ప్రభుత్వం పాడి రైతులకు లబ్ధి చేకూరాలనే ఉద్దేశ్యముతో మహిళా పాడి రైతులకు పిడిసిసి బ్యాంకు ద్వారా ఋణాలు మంజూరు చేయించడం జరుగుతుందని పశుసంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ కె.బేబిరాణి మహిళా పాడి రైతులకు సూచించారు. మంగళవారం నాడు కె.ఉప్పలపాడు గ్రామంలో పశుసంవర్ధక శాఖ వారి ఆద్వర్యంలో జగనన్న పాలవెల్లువ పథకానికి సంబందించి ఋణ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.బేబి రాణి మాట్లాడుతూ ప్రభుత్వం పాడి రైతులకు లబ్ధి చేకూరాలనే ఉద్దేశ్యముతో మహిళా పాడి రైతును సహకార సంఘాలుగా ఏర్పాటు చేసి ఆ సంఘాలను రిజిస్ట్రేసన్ చేయించారన్నారు. పాలు పోసే మహిళలకు గేదెలు కొనుగోలుకు పిడిసిసి బ్యాంకు ద్వారా ఋణాలు మంజూరు చేయించడం, వాటి పోషణ కొరకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులను బ్యాంకుల ద్వారా అందించటం జరుగుతుందన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా రాయితీపై పశుగ్రాస విత్తనాలను అందచేస్తున్నామని తెలిపారు. కె.ఉప్పలపాడు యూనియన్ బ్యాంకు ద్వారా ఇప్పటి



సమావేశంలో మాట్లాడుతున్న పశుసంవర్ధక శాఖ జెసి బేబిరాణి

వరకు 44 మంది పాడి రైతులకు దాదాపుగా రూ.43 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్, కె.ఉప్పలపాడు యూనియన్ బ్యాంకు మేనేజర్ , పిడిసిసి బ్యాంకు కొండపి శాఖ మేనేజర్, వైకాపా రాష్ట్ర నాయకులు డాకా పిచ్చిరెడ్డి, పశుసంవర్ధక శాఖ డిప్యూటి డైరెక్టర్ కె.రమేష్‌బాబు, పశువైద్యాదికారి బి.పేరయ్య, యంపిడివో రమణమూర్తి, జగనన్న పాలవెల్లువ కొండపి రూట్ ఇన్‌చార్జి అశోక్‌కుమార్, ఏపియం రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

ప్రజాశక్తి-పొన్నలూరు

మండలంలోని ఎపి ప్రభుత్వం అడ్డగోలుగా చేస్తున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. మండల పార్టీ అధ్యక్షులు అనుమల సాంబశివరావు ఆధ్వర్యంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలదేరారు. అనంతరం సమస్యతో కూడిన వినతిపత్రాలను పోలీస్‌స్టేషన్‌లో, తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాకుయకులు కరణా కోటిరెడ్డి, యువ నాయకులు దాసరి క్రిష్ణారావు, ఎస్టీసెల్ ఒంగోలు పార్లమెంట్ సెక్రటరీ రాపూరి కోటేశ్వరమ్మ, మండవ మురళీ, ఫసల రమణయ్య, మండల మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ఖాదర్‌బాషా, నాయకులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

'గిడుగు' సేవలు చిరస్మరణీయం: కలెక్టర్

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

తెలుగు భాషా వికాసానికి గిడుగు వెంకట రామమూర్తి చేసిన సేవలను స్మరించుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. మంగళవారం గిడుగు వెంకట రామమూర్తి 160వ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో జిల్లా కలెక్టర్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి గ్రాంధిక భాషను వ్యవహారిక భాషగా మార్చడానికి కృషి చేసిన మహానుభావు డని పేర్కొన్నారు. గ్రాంధిక భాషను వ్యవహారిక భాష చేయడానికి ఉద్యమం నడిపారన్నారు. తెలుగు బాషాభివద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ కవులను



తెలుగు తల్లికి నివాళి అర్పిస్తున్న సాహితీప్రియులు

కలెక్టర్ సన్మానించారు. ముందుగా గిడుగు వెంకట రామ మూర్తి చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కలెక్టరేట్ ముందు ఏర్పాటు చేసిన అద్దంకి పద్య శాసనాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో



తెలుగు భాష దినోత్సవం సందర్భంగా సన్మానించిన ప్రముఖులతో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, నందనం శ్రీనివాసరావు, మన్నే శ్రీనివాసరావు, దివి శ్రీరామ్మూర్తి, రావూరి నరసింహరావువర్మ, పోలాసం వీరాజనేయులు, కె రాజేశ్వరి, జొన్నలగడ్డ సాధు హెర్బిట్, బివిఎస్ నారాయణ భట్టు, నందిరాజు విజయ్ కుమార్, పరిమి సుబ్రమణ్యాచారి తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల: వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి 160వ జయంతిని సాహితీ భారతి, ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ క్లినిక్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సాహితీవేత్త బిడిఎస్ ప్రసాద్, ప్రముఖ రచయిత మన్నే శ్రీనివాస్, ప్రజాకవి డాక్టర్ శ్రీనివాస్, దివి శ్రీనివాసమూర్తి, ఆదం షఫీ, మాల్యాద్రిరావు, రావూరి నరసింహ వర్మ, బొద్దుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కస్తూరి శ్రీనివాసరావు పలువురు సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

బాపట్ల రూరల్: తెలుగు భాషా కోవిదుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా మంగళవారం కవిత సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గుదే రాజారావు ఆధ్వర్యంలో



గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సాహితీ ప్రముఖులు

బాపట్ల మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తహశీల్దారు సిహెచ్ సుధారాణి, ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబు, బుద్దం ట్రైమ్స్ అధ్యక్షులు శ్రీనివాసరావు, వీఆర్వోలు, మహిళలు పాల్గొన్నారు.

బాపట్ల: మాతృ భాషలోనే ప్రతి ఒక్కరూ మాట్లాడాలని ప్రముఖ ఎండో క్రైనాలజిస్ట్ డాక్టర్ శరత్‌బోస్ అన్నారు. మంగళవారం బాపట్ల జిల్లా రచయితల సంఘం శ్రీ భావ పురి విద్యాసంస్థలు ప్రాంగణంలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలు జయలక్ష్మి ప్రసన్న, బి మోహిని మహిమ, కే దుర్గా భవానిలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రచయితల సంఘం అధ్యక్షుడు తిమ్మన శ్యామ్ సుందర్, ప్రముఖ పద్య కవి వంగర శ్రీధర్, ఎం అనిల్ కుమార్‌రెడ్డి, షేక్ బాబావలి, జీవి, నందిరాజు విజయ్ కుమార్ పోలాసం వీరాంజనేయులు, ఆవుల వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కే సుబ్బారావు, కె చంద్రశేఖర్, ఆక్సి, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.



పద్య శాసనాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

అద్దంకి పద్య శాసనం ఆవిష్కరణ

ప్రజాశక్తి-బాపట్ల

తెలుగు పద్యం బాపట్ల జిల్లాలోనే పురుడు పోసుకోవడం జిల్లా వాసులందరికీ గర్వకారణమని బాపట్ల జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. మంగళవారం తెలుగు బాషా దినోత్సవం సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో నెలకొల్పిన అద్దంకి పద్య శాసనాన్ని జిల్లా కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుకు కావ్య భాష హెూదా కల్పించిన అద్దంకి పద్య శాసనం బాపట్ల జిల్లా కీర్తిని చాటుతోందని అన్నారు. తెలుగు భాషా సాహిత్య ప్రాచీనతకు ఈ శాసనం అద్దం పడుతోందన్నారు. తెలుగు పద్య మహాసౌధానికి పునాదిరాళ్ళ మోసినవారు బాపట్ల జిల్లావాసులు కావడం విశేషమని పేర్కొన్నారు. తెలుగు పద్యాన్ని శాసనాలకెక్కించిన కవులు తొమ్మిదో శతాబ్దంలోనే బాపట్ల జిల్లాలో ఉండటం చారిత్రాత్మక ఘట్టమన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె లక్ష్మి శివజ్యోతి, ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబు, చిత్రకారుడు జీవి, సాహితీవేత్తలు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్: హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ చరిత్రలో గొప్ప ఫీల్డ్ హాకీ ఆటగాడిగా పరిగణించబడ్డారని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల ఇన్‌చార్జ్ అసోసియేటెడ్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ వివి సత్యనారాయణ అన్నారు. ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో మంగళవారం హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ వివి సత్యనారాయణ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్‌చంద్ 1928, 1932, 1936లో ఫీల్డ్ హాకీలో భారతదేశానికి మూడు ఒలింపిక్ బంగారు పతకాలను సంపాదించారన్నారు. తన అసాధారణ బాల్ నియంత్రణ గోల్-స్కోరింగ్ విన్యాసాలతో ప్రసిద్ధి చెందారని తెలియజేశారు. 1928 నుంచి 1964 వరకు ఎనిమిది ఒలింపిక్స్‌లో ఏడింటిలో భారతదేశం ఫీల్డ్ హాకీ ఈవెంట్‌ను గెలుచుకోవడంతో అతని ప్రభావం ఈ విజయాలకు మించి విస్తరించిందన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు భాను ప్రత్యూష, హయత్ అలీ, సఫీనా సుల్తానా మాట్లాడారు. వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ వై ఫణీంద్ర కుమార్ కళాశాల విద్యార్థులచే ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేయించి ఆ తరువాత కళాశాల ప్రాంగణం నుంచి మున్సిపల్ స్టేడియం వరకు క్రీడా అవగాహన కోసం ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్, ఇన్‌చార్జ్ ఓఎస్ఏ అధికారులు డాక్టర్ విమల బీర, డాక్టర్ ఎన్ వినోద, డాక్టర్ వై శ్రీనివాస్ బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

'భాష్యం'కు అనుమతులొచ్చాయి: ఎంఈఓ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల భాష్యం పాఠశాల యాజమాన్యం పూర్తిస్థాయిలో అనుమతులు తెచ్చుకుందని బాపట్ల విద్యాశాఖ అధికారి నిరంజన్ విలేకరులకు తెలియజేశారు. గతంలో ఎటువంటి అనుమతి లేకుండా పాఠశాల నిర్వహిస్తున్న విషయంపై ప్రజాశక్తిలో కథనాలు వచ్చిన సంగతి విదితమే. దీంతో అధికారులు పాఠశాల యాజమాన్యానికి నోటీసులు అందజేశారు. నోటీసులపై స్పందించిన యాజమాన్యం పాఠశాలకు కావలసిన అనుమతులు తీసుకున్నట్లు అధికారులు తెలియజేశారు.

అక్రమ ఇసుక దందాపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల నియోజకవర్గంలో వైసీపీ నాయకులు చేస్తున్న ఇసుక దందా, అక్రమ తవ్వకాలపై తగు చర్యలు తీసుకొని ప్రకృతిని పరిరక్షించాలని కోరుతూ బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్రవర్మ సూచనల మేరకు బాపట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం బాపట్ల మండల తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారుకు, రూరల్ పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ నాయకులు బరితెగించి ఇసుక అక్రమ దందా చేస్తూ కోట్లు గడిస్తున్నారని అన్నారు. బాపట్ల ప్రజలు ఓట్లేసి గెలిపించిన ఎమ్మెల్యే కోన రఘుపతి అవినీతి మత్తులో సంపాదనే ధ్యేయంగా ఇసుక అక్రమ తవ్వకాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, కావూరి శ్రీనివాసరెడ్డి, ఇనగంటి గాంధీ, గుడిపల్లి సాంబశివరావు, ఫరీద్ మస్తాన్, మీరావలి కొల్లూరి వెంకట్రావు, మరీదు వెంకటేశ్వరరావు, అంద్రెయ్య, పరిశా రమేష్, చెన్నుపాటి కిషోర్, జెట్టి దినేష్, హనుమాంజీ, యలమంద, ఆడే వంశీ, షాలేం రాజు, ఉమ్మారెడ్డి వెంకటేష్, దుర్గాప్రసాద్, సోములు, సలగల రాజా, చార్లెస్, పసుపులేటి శివ, పల్నాటి శ్రీను, తాహేర్, బొద్దు గోవింద్, యోబు, అమరేష్, తాత చినబాబు, రసూల్ పాల్గొన్నారు.



తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న టిడిపి నాయకులు

పక్కా గృహాల నిర్మాణంలో పురోగతి

మేనేజింగ్ డైరెక్టర్ శివప్రసాద్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జగనన్న కాలనీలలోని పక్కాగృహాల నిర్మాణాలలో అధికారులు పురోగతి సాధించారని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం శివప్రసాద్ తెలిపారు. పక్కా గృహ నిర్మాణాల ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. పక్కాగృహ నిర్మాణాలలో తొలిదశ లక్ష్యాలను అధికారులు అధిగమించారని మేనేజింగ్ డైరెక్టర్ శివప్రసాద్ చెప్పారు. బాపట్ల జిల్లాలో 31,109 పక్కా గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆగస్టు 30వ తేదీ నాటికి 11 వేల గృహాలను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా జిల్లా కలెక్టరు నాయకత్వంలో అధికారులు అధిగమించారని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ, విద్యుత్, ఆర్‌డబ్ల్యుఎస్, డ్వామా, డిఆర్‌డిఏ, మెప్మా తదితర శాఖల అధికారులంతా సమిష్టి కృషితో 11 వేల 871 గృహాలు పూర్తయ్యేలా చిత్తశుద్ధితో పనిచేశారని ప్రశంసించారు. పునాది దశలోని గృహాల నిర్మాణం 50 శాతం పురోగతిలో ఉందన్నారు. జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో 6,267 గృహాలకు వ్యక్తిగత



అనుబంధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షిస్తున్న ఏపీ గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శివప్రసాద్, కలెక్టర్ రంజిత్ బాషా

మరుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు. అందులో 2,237 గృహాలలో వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రజలు నిర్మించుకోగా మిగిలినవి సత్వరమే పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఉపాధిహామీ పథకం కింద ఆయా కాలనీలలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రతి కాలనీలో గృహ నిర్మాణాలకు అవసరమైన వనరులు సమకూర్చాలని ఆయన సూచించారు. జగనన్న కాలనీలలోని పక్కా గృహ నిర్మాణాలకు యుద్ధప్రాతిపదికన ఇంకుడు గుంతలు నిర్మించాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా చెప్పారు. ప్రస్తుతం రూఫ్ దశలోని 2,899 గృహాలకు ఇంకుడు గుంతలు మంజూరు చేయగా వివిధ దశల్లో నిర్మాణాలు ఉన్నాయన్నారు. 1600 ఇంకుడు గుంతలకు గ్రామ పంచాయతీలో తీర్మానాలు, అనుమతులు తీసుకోవాలన్నారు. వీటిపై ఎంపిడిఓలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశిం చారు. భూగర్భ జలాలు తక్కువగా ఉన్న కాలనీలన్నింటి లోనూ ఇంకుడు గుంతలు నిర్మించాలని కలెక్టరు తెలిపారు. ఉపాధిహామీ పథకం అనుసంధానంగా ఈ పనులు చేపట్టాలన్నారు. 10,600 గృహాలు పునాదికి దిగువ స్థాయిలో ఉండడంపై ఆయన ఆరా తీశారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలోని జగనన్న కాలనీలలో నిర్మిస్తున్న పక్కా గృహాల ఫొటోలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయాలని ఆయన ఆదేశించారు. వేటపాలెం మండలం కొణిజేటి నగర్-2లోని 273 గృహాల నిర్మాణం ఇప్పటికే పూర్తయ్యిందని చెప్పారు. ఈ నెల 30వ తేదీన ఆ కాలనీలోని గృహాలను ప్రారంభించనున్నట్లు కలెక్టరు తెలిపారు. లక్ష్యాలను మించి బాపట్ల జిల్లాలో పురోగతి సాధించడంపై జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాను రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం శివప్రసాద్ శాలువలు కప్పి, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పిడి ప్రసాద్, డ్వామా పిడి వై శంకర్ నాయక్, డిఆర్‌డిఏ పిడి బి అర్జున్ రావు, అనుబంధ శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో..

మోడీ ప్రభుత్వం విఫలం: సిపిఎం

ప్రజాశక్తి-చీమకుర్తి

నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలోనూ, ధరలను అదుపు చేయడంలోనూ మతోన్మాద బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, అధిక ధరలు, విద్యుత్ ఛార్జీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సమరభేరి జాతాను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీలు కల్పిస్తూ సామాన్యుల నడ్డి విరుస్తోందన్నారు. మోడీకి భజన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో విద్యుత్, ఇతర చార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపుతోందన్నారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో స్థానిక ఎమ్మెల్యే కూడా



జెండా ఊపి జాతాను ప్రారంభిస్తున్న పూనాటి ఆంజనేయులు

పూర్తిగా విఫలమయ్యారన్నారు. నియోజకవర్గ కన్వీనర్ ఎస్‌కె మాబు మాట్లాడుతూ మల్లవరం, రామతీర్థం రిజర్వాయర్ల గేట్ల రిపేరు, కాలువ కట్ట నిర్మాణ పనులు చేయడంలో విఫలమాయ్యారన్నారు. సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ గ్రానైట్ పరిశ్రమను కాపాడి కార్మికుల ఉపాధిని నిలబెట్టాలని అన్నారు. జాతా మండలంలోని చీమకుర్తి, కెవి పాలెం, మువ్వావారిపాలెం, మర్రిపాలెం, రావిపాడు, పులికొండ, ఆర్‌ఎల్‌పురం, యల్లయ్య నగర్, మర్రిచెట్లపాలెం, అయ్యపురాజుపాలెం, నిప్పట్లపాడు, దేవరపాలెం గ్రామాలలో పర్యటించింది. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పమిడి వెంకటరావు, కాలం సుబ్బారావు, నియోజకవర్గ కమిటీ సభ్యులు యు ఆదిలక్ష్మి, నెరుసుల వెంకటేశ్వర్లు, బంకా సుబ్బారావు, బసవపున్నయ్య, మండల నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, కె చినపురెడ్డి, కంకణాల వెంకటేశ్వర్లు, కుమ్మిత శ్రీనివాసులరెడ్డి, శీలం ఆదినారాయణ, కొల్లూరి వెంకటేశ్వర్లు , బెజవాడ శ్రీను, పులి ఓబులరెడ్డి, నుగ్గు శ్రీను, కొండయ్య, కరీదు వెంకటేశ్వర్లు, నారాయణ, కొండయ్య, నరసింహారావు, కృష్ణయ్య, ప్రభుదాసు పాల్గొన్నారు.

రెండు రోజులు సమ్మె చేస్తాం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం కార్డు ప్రైమ్ 2.0 విధానాన్ని 2023 సెప్టెంబరు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టడన్ని నిరసిస్తూ బుధవారం, గురువారం రెండు రోజులు దస్తావేజు లేఖర్లు, స్టాంపు వెండర్లు, డిటిపి ఆపరేటర్లు సమ్మె చేపట్టనున్నట్లు మార్కాపురం దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ పీరా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్డు ప్రైమ్ 2.0 విధానాన్ని నిరంకుశంగా ప్రవేశపెట్టడం దారుణమన్నారు. ఈ విధానం ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడదని, ఒరిజినల్ దస్తావేజులు లేకుండా కేవలం డిజిటల్ దస్తావేజులు డౌన్లోడ్ చేసుకొని అది ప్రింట్ తీసుకొని ఒరిజినల్ దస్తావేజుగా చలామణి అయ్యేటట్లు నూతన విధానం ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతోందని దీన్ని అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ప్రభుత్వం తెలిపిన విధంగా దస్తావేజును తయారు చేసుకొను కక్షిదారులకు దస్తావేజులు చదువుకొను అవకాశం లేక తయారుచేసిన దస్తావేజులో తప్పులను గమనించేందుకు వీలుకాక అనేకమైన న్యాయపరమైన సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఈ విధానం వలన రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా ప్రభుత్వానికి ఆర్థిక వనరులు సమకూర్చే దస్తావేజు లేఖర్ల, వెండర్ల వ్యవస్థను కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమపై దయవుంచి రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖర్లు, స్టాంపు వెండర్లు, డిటిపి ఆపరేటర్లు, సహాయకులు జీవితాలతో అడుకోవద్దని వాపోయారు. ఈ రెండు రోజులు రాష్ట్రవ్యాప్తంగా పెన్‌డౌన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమ్మెకు ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని తమకు సంఘీభావం తెలిపాలన్నారు. అనంతరం సమ్మె నోటీసులను మార్కాపురం జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దస్తావేజు లేఖర్లు టివి సుబ్బారావు, మోహన్, సుబ్బయ్య, సీతారెడ్డి, లక్ష్మిరెడ్డి, పిన్నిక శివ, షేక్ జాహీర్‌రాజ్, స్టార్ మస్తాన్, షేక్ నాసర్ సాహెబ్, షేక్ యాసీన్ అహ్మద్, దూదేకుల నాసరయ్య, అశోక్, బొజ్జయ్య, షేక్ కలాం, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సబ్ రిజిస్ట్రార్‌కు సమ్మె నోటీసును అందజేస్తున్న దస్తావేజు లేఖరులు

భవిష్యత్తుకు గ్యారెంటీ: ముత్తుముల

ప్రజాశక్తి-గిద్దలూరు

'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని టిడిపి గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి కోరారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నియోజకవర్గం లోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం ఒంగోలు పార్లమెంట్ కో-ఆర్డినేటర్ రవీంద్ర, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పార్లమెంట్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అశోక్‌రెడ్డి

'పోయిన బంగారు హారం దొరికింది'

ప్రజాశక్తి-ఒంగోలు: బంగారు హారం ఉన్న బ్యాగ్ కనిపించకపోవడంతో వన్‌టౌన్ సిఐ చొరవతో వెంటనే వెతికి ఫిర్యాదుదారుకు అప్పగించిన ఘటన మంగళవారం జరిగింది. ఓ ప్రయాణికురాలు సోమవారం రాత్రి ఒంగోలు ఆర్టీసీ గరుడ బస్సు లోపల లగేజీ పెట్టే స్థలంలో బ్యాగ్ పెట్టింది. కాసేపటికే అది కనిపించలేదు. ఆ బ్యాగ్‌ను గుర్తు తెలియని వ్యక్తి అక్కడి నుంచి తీసి, వేరే ప్రదేశంలో పెట్టాడు. దీంతో బ్యాగ్ కనపడలేదని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే ఒంగోలు 1వ పట్టణ పోలీస్ ఇన్‌స్పెక్టర్ టి వెంకట్, సిబ్బంది బస్టాండ్ వద్దకు చేరుకొని అంతటా వెతికి వారి బ్యాగ్‌ను, బ్యాగ్‌లో వున్న సుమారు రూ.3 లక్షల విలువైన బంగారు హారాన్ని తిరిగి ఫిర్యాదుదారులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులు సిఐకి కృతజ్ఞతలు తెలిపారు.



హారాన్ని అప్పగిస్తున్న వన్‌టౌన్ సిఐ

రాష్ట్రవ్యాప్తంగా 'ప్రకాశం'లో అడ్మిషన్లు: రామయ్య

ప్రజాశక్తి-కందుకూరు

వాయు, విద్యుత్ ఉత్పత్తి కేంద్ర స్థాపనతో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ రాష్ట్రంలో మరో ఆదర్శానికి వేదిక య్యింది. పుట్టగొడుగుల్లా ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలలో అడ్మిషన్లు నియోజకవర్గాలు, మండల ప్రాంతాలకు పరిమితం అవుతున్న స్థితిలో తమ కాలేజీలో పలు జిల్లాల నుంచి ప్రవేశాలు పొందడం సమర్థతకు గీటురాయిగా భావిస్తున్నా మని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్ష వ్యక్తం చేశారు. రాయలసీమ కోస్తా ప్రాంతానికి చెందిన అన్ని జిల్లాల విద్యార్థులు వివిధ బ్రాంచీలలో అడ్మిషన్లు పొందడం ప్రకాశంకు గర్వకారణమని అన్నారు. అకడమిక్స్, ప్లేస్‌మెంట్స్‌లో అడుగడుగునా యాజమాన్యం తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ వల్లనే కర్నూలు, తిరుపతి, అనంతపురం, నెల్లూరు, కృష్ణా, గోదావరి జిల్లాల నుంచి విద్యార్థులు చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు.

అకడమిక్స్‌పై యాజమాన్యం దృష్టి

విద్యార్థి హాజరు మొదలు, మిడ్ పరీక్షల్లో కూడా యాజమాన్య స్థాయిలో విశ్లేషణ జరుగుతుండటంతో తల్లిదండ్రుల్లో విశ్వాసం పాదుకుంటోందని ఆయన చెప్పారు.



ప్రకాశం కాలేజీ భవనం

హాజరు, మార్కులు తగ్గిన విద్యార్థులకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించడం, అవసరమైతే తల్లిదండ్రులను పిలిపించి సమీక్షించడం తదితర విధానాలు పొరుగు జిల్లాల విద్యార్థులు తమ కాలేజీలో చేరేందుకు దోహదపడుతున్నాయని అన్నారు. యూనివర్సిటీ నిర్వహించే పరీక్షలతో పాటు ప్రతి సబ్జెక్టులో ఒక యూనిట్ సిలబస్ పూర్తికాగానే బేసిక్స్‌పై విశ్లేషణాత్మక పరీక్ష జరుగుతాయి. దీనివల్ల విద్యార్థులు ఉత్తీర్ణతా శాతం కూడా అగ్రగామిగా ఉండడం మరో ప్రగతి పథమని రామయ్య వివరించారు.

ప్లేస్‌మెంట్స్‌లో ఉన్నత స్థానం

హెచ్‌సిఎల్‌లో 15 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న యాజమాన్య ప్రతినిధి డాక్టర్ కే విజయ శ్రీనివాస్ ప్లేస్‌మెంట్స్ పర్యవేక్షిస్తున్నారు. 2-3 సంవత్సరాలలోనే క్యాంపస్ రిక్రూట్మెంట్ (సిఆర్‌టి) శిక్షణ ప్రత్యేక సంస్థల ద్వారా నిర్వహించడం, ఉద్యోగాలు సాధించడంలో తమ విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉంటున్నారు. దాదాపు నూరు శాతం విద్యార్థులు డిగ్రీతో పాటు ఉద్యోగ పత్రం లక్ష్యంగా ప్రకాశం పయనిస్తోందన్నారు. గత రెండు మూడు సంవత్సరాలలో టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ తదితర మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు సాధించి డాక్టర్ విజయ్ లక్ష్య సాధన చేశారని రామయ్య వెల్లడించారు.

ఎన్‌సిసి

ఎన్‌సిసి యూనిట్ ప్రారంభించిన మూడేళ్లలో తొలి ఏడాది నుంచే తమ విద్యార్థులు వివిధ విభాగాలలో అగ్రశ్రేణిలో నిలవడం ఆనందదాయకమన్నారు.



గీతాంజలి పాఠశాలలో సంబరాలు

మాతృభాష పట్ల మమకారం పెంచుకోవాలి

ప్రజాశక్తి-పొదిలి: మాతృ భాష పట్ల విద్యార్థులు మమకారం పెంచుకోవాలని స్థానిక గీతాంజలి విద్యా సంస్థల కరస్పాండెంట్ కె భాగ్యలక్ష్మి అన్నారు. మంగళ వారం పట్టణంలోని గీతాంజలి స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం, నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమం, ఓనం ఫెస్టివల్ వేడుకలు నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠ శాల యాజమాన్యం ఉత్సాహంగా పాల్గొన్నారు. వక్తలు తెలుగు భాష ప్రాముఖ్యతను వివరించారు. స్కూల్ ఛైర్మన్, కరస్పాండెంట్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలను నిర్వహిం చుకోవాలని అన్నారు. నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో సంవత్సరా లుగా ఎంతోమంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తమ పాఠశాల పునాదిగా ఉందన్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల ఆదరాభిమానమే ఉత్తమ వైద్యుడ్ని చేసింది

ప్రజాశక్తి-పొదిలి

గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు మంచి సేవలు అందించేందుకు ప్రజల ఆదరాభిమానమే తనను ఉత్తమ వైద్యున్ని చేసిందని కెకెమిట్ల పిహెచ్‌సి వైద్యులు, జనవిజ్ఞాన వేదిక పొదిలి డివిజన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ ఎస్‌పి బాలయ్య అన్నారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పి బాలనరసయ్య అధ్యక్షతన బాలయ్య అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి-2 బరిగె నరసింహారావు, ఎంపీపీ మోరుబోయిన మురళీకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కె వెంకటేశ్వర్లు, కరేటి రామకోటేశ్వరరావు, మాజీ ఎంపిటిసిలు కందెర నాసరయ్య, మంచికల చిన కోటేశ్వరరావు, వైస్ ఎంపిపి గొంగటి కరుణయ్య, సీనియర్ పాత్రికేయులు మాజీ సర్పంచ్ ఎం ఐజాక్ న్యూటన్, సలకనూతల సర్పంచ్ అంజయ్య, సిఐటియు నాయకులు ఆరికట్ల శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జివి కొండారెడ్డి

రైతులను ఆదుకోవాలి: సిపిఎం

ప్రజాశక్తి-కనిగిరి: కరువు నుంచి ప్రకాశం జిల్లా రైతులను, ప్రజలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి కేశవరావు అధ్యక్షతన స్థానిక సుందరయ్య భవనంలో మంగళవారం సాయంత్రం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. కరువు బృందాల ను ఏర్పాటు చేసి నష్టం అంచనా వేసి రైతులను, ప్రజలను ఆదుకునే విధంగా నష్టపరిహారం అందించాలని కోరారు. విద్యాసంస్థల్లో ఫీజులు రద్దు చేయాలని, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుల నియామకం చేపట్టి వైద్య సేవలు అందించాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ద్వారా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వ్యతిరేకిస్తూ ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 4 వరకు వివిధ రూపాల్లో చేపట్టే ఆందోళన నిరసన కార్యక్రమాలను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి మాలకొండరెడ్డి, జి శ్రీనివాసులు, పి నరేంద్ర, ఆర్ ఏడుకొండలు, శాంతకుమారి, యు పిచ్చయ్య, రమణమ్మ, వెంకటమ్మ, ఎలిషమ్మ, రమ, హజరత్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి వకుల్ జిందాల్ వార్షిక తనిఖీ

- ప్రాపర్టీ నేరాల నివారణకు పటిష్ట బీట్‌లు
- అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా
- బహిరంగా ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - కారంచేడు

బహిరంగా ప్రదేశాల్లో మద్యం తాగేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసు సిబ్బందికి సూచించారు. స్థానిక పోలీసు స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేశారు. తొలుత సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. వివిధ కేసులలో సీజ్ చేసిన ప్రాపర్టీని, వాహనాలను పరిశీలించారు. సచివాలయ మహిళా పోలీసులు, పోలీసు సిబ్బందితో సమావేశమయ్యారు. స్టేషన్ పరిధిలో తరచు జరుగుతున్న నేరాల గురించి ఆరా తీశారు. సిబ్బంది విధులను అడిగి తెలుసుకున్నారు. రౌడీలు, అనుమానితులు, పాత నేరస్తుల వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం వారి జీవన విధానం గురించి నిఘా ఉంచాలని సూచించారు. దత్తత గ్రామాలను వారానికి ఒకసారి సందర్శించాలని అన్నారు. పేకాట, కోడిపందాలు ఇతర అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు. స్టేషన్‌లో నిర్వహించే వివిధ క్రైమ్ రికార్డులను, సిడి ఫైల్స్‌ను పరిశీలించారు. కేసుల పురోగతి ఎప్పటికప్పుడు సిసిటిఎన్ఎస్‌లో నమోదు చేసుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని, వృత్తి నైపుణ్యాన్ని ఉపయోగించి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాత్రి వేళల్లో బీట్స్‌కు యాప్‌ను ఉపయోగించాలని సూచించారు. ముఖ్యమైన ప్రదేశాలు, రహదారులపై తప్పని సరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చెయ్యాలన్నారు. పోలీసు సిబ్బంది శాఖాపరమైన సమస్యలు అడిగి తెలుసుకున్నట్లు మీడియాకు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. మహిళలు, మైనర్ బాలికలపై ఎవరైనా నేరాలకు పాల్పడినా, ఇతర తీవ్ర నేరాలకు పాల్పడిన చట్టం నుండి తప్పించుకోకుండా తగిన శిక్ష పడేవిధంగా కోర్టు ట్రయిల్ మానిటరింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. తద్వారా గతంలో ఎన్నడూలేనివిధంగా కోర్టుల్లో ముద్దాయిలకు శిక్షలు పడుతున్నాయని అన్నారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. కార్యక్రమంలో చీరాల డిఎస్‌పి ఎస్ ప్రసాదరావు, ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి సూర్యనారాయణ, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఏ శ్రీనివాస్, కారంచేడు ఎస్ఐ జి శ్రీనివాసరావు, సిసి హరికృష్ణ పాల్గొన్నారు.



స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎస్‌పి వకుల్‌జిందాల్




డిపోలో ధర్నా చేస్తున్న ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్మికులు

జిఒ నెం.70, 71 రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - అద్దంకి : జిఒ నెంబర్ 70, 71రద్దు చేయాలని కోరుతూ ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో గంగాధర్ అధ్యక్షతన సోమవారం ధర్నా నిర్వహించారు. కార్మికులు సెలవు సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గంగాధర్ అన్నారు. సెలవుల విషయంలో సిఐ ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కండక్టర్లను ఎక్కువగా ఓడిలుగా ఉపయోగించి సెలవు సమస్య తీవ్రం చేశారన్నారు. కార్మికుల కనీస అవసరాలు గుర్తించి సెలవు మంజూరు చేయాలని కోరారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కార్మికులను కట్టు భానిసలు చేస్తున్న జిఓ నెం.70, 71 రద్దు చేయాలని కోరారు. ఈ జిఒపై ఎస్‌డబ్ల్యూఎఫ్ గతంలో సుప్రీంకోర్టుకు వెళ్లినట్లు తెలిపారు. కోర్టు జడ్జిమెంటును రిజర్వులో ఉంచిందని తెలిపారు. గతంలో ఈ జిఒలో 32క్లాజులు ఉంటే ఇప్పుడు 54క్లాజులు జోడించి జిఓ విడుదల చేయడం దారుణమని అన్నారు. దీనిని రద్దు చేసి 1/2019 సర్క్యులర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిపో కార్యదర్శి సుబ్బారావు మాట్లాడుతూ కార్మికులకు సెలవు ఇచ్చి డిడిలు చేయించుకునే విధంగా ఇచ్చిపుచ్చుకునే ధోరణి అవలంబించాలని కోరారు. కార్మికులను బలవంతంగా సిక్‌లోకి పంపే విధానాన్ని మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో బీబి జాన్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంకొల్లు దస్తావేజు లేఖర్ల పెన్ డౌన్

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కొత్తగా ప్రవేశ పెట్టిన కార్డు ప్రైమ్ 2.0 సందర్భముగా ప్రజలు, దస్తావేజు లేఖర్లు, డిటిపి ఆపరేటర్లు మరియు స్టాంపు వెండర్లుకు జరుగు నష్టంపై రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం పిలుపు మేరకు ఈ నెల 30, 31 తేదీలలో ఇంకొల్లు సబ్జిస్ట్రారు ఆఫీసు పరిధిలో కార్డు ప్రైమ్ 2.0కు నిరసనగా పెన్ డౌన్ కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమానికి ఇంకొల్లు సబ్ రిజిస్ట్రారు ఆఫీసు పరిధిలోని దస్తావేజు లేఖరులు తానికొండ ఎలియాజరు (దస్తావేజు లేఖర్లు రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘ ఉపాధ్యక్షులు), అమ్మనమంచి శ్రీనివాసరావు, బండ్ల వెంకట సుబ్బారావు, షేక్ అబ్దులా, పోలూరి జగన్మోహనరావు, వంకాయలపాటి శ్రీనివాసరావు, బాచిన శ్రీనివాసరావు, చల్లా పూర్ణచంద్రశేఖర్, యనమండ్ర కృష్ణమోహన్, రావి మధుసూదనరావు, డిటిపి ఆపరేటర్లు కుర్రా అనంతలక్ష్మి మద్దినేని నిర్మల, మండవ రాఘవ, జరుగుల పార్వతి, స్టాంపు వెండర్లు బాచిన శ్రీనివాసరావు, అమరా రామమోహనరావు, రావూరి రంగారావు పెన్డౌన్ కార్యక్రమానికి సహకరించాలని కోరారు.ధ


జ్యోతి చంద్రమౌళిని సన్మానిస్తున్న కలక్టర్ రంజిత్ బాషా

చంద్రమౌళికి కలెక్టర్ ఘన సన్మానం

ప్రజాశక్తి - అద్దంకి : తెలుగు భాషా దినోత్సవంను సందర్భంగా బాపట్ల కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ రంజిత్ భాషా ఆధ్వర్యంలో వ్యవహారిక బాషా ఉద్యనేత గిడుగు రామమూర్తి పంతులు 160వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాతృ భాష యొక్క గొప్పతనాన్ని వివరించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని తెలుగు కవులను, తెలుగు అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బాగంగా రిటైర్డ్ తెలుగు అధ్యాపకులు, చారిత్రిక పరిశోధకులు జ్యోతి చంద్రమౌళిని కలెక్టర్ రంజిత్ భాషా ఘనంగా సన్మానించారు.

సంచార జాతులను రాజ్యాంగంలో చేర్చాలి

ప్రజశక్తి - చీరాల

సంచార జాతుల కులాలను రాజ్యాంగంలో చేర్చి తమ జాతి ప్రజల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సంచార జాతుల జిల్లా అధ్యక్షులు కత్తుల దుర్గారావు కోరారు. ఈనెల 31న రాజమహేంద్రవరంలో జాంపేట ఆనంద్ కన్వేషనల్ హాలులో జరుగుననున్న విముక్తి సంచార జాతుల 71వ స్వతంత్ర దినోత్సవం 7వ వార్షికోత్సవ రాష్ట్ర సభను జయప్రదం చేయాలని కోరారు. సంచార జాతుల వ్యవస్థాపకులు, ఎపి కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న సంచార జాతుల కులాలను రాజ్యాంగంలో చేర్చాలని, సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మహాసభను ఏర్పాటు చేశారని అన్నారు. చీరాల, వేటపాలెం మండలాల్లోని సంచార జాతుల కులాల నాయకులను, మహిళలను కలిసి మహాసభల కర పత్రాలు పంపిణీ చేశారు. సభకు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో సంచార జాతుల చీరాల నాయకులు కత్తుల లక్ష్మయ్య, కత్తుల ముసలయ్య, పసుపులేటి శ్రీనివాసులు, పసుపులేటి వెంకట్రావు, పొగడ్త ఆంజనేయులు, ప్రసాదం రాంబాబు, పసుపులేటి లక్ష్మి, కత్తుల ఏడుకొండలు, పసుపులేటి సత్యనారా యణ, జంగాలపల్లి వెంకయ్య, కత్తుల బసవయ్య, పసుపులేటి వీరస్వామి, వేటపాలెం నాయకులు జక్కుల పెదనాగేశ్వరరావు, పసుపులేటి భాస్కరరావు, కత్తుల దుర్గయ్య, కత్తుల కోటయ్య, కత్తుల ఆంజనేయులు, జక్కుల సుబ్బారావు, బొజ్జ అంకమ్మరావు, పరుశు రాం పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న పెంద్ర వీరన్న

ఇసుక అక్రమ దందాపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కొల్లూరు

ఇసుక దోపిడీపై టిడిపి నాయకులు రెండో రోజు ఇసుక సత్యాగ్రహం నిర్వహించేందుకు టిడిపి మండల కన్వీనర్ మైనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఇసుక క్వారీల వద్దకు బయలుదేరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డగించారు. దీంతో పోలీసులు, టిడిపి నేతలకు వాగ్వివాదం జరిగింది. టిడిపి కన్వీనర్ మైనేని మురళీకృష్ణ రోడ్డుపై కూర్చుని నిరసన తెలిపారు. పోలీసులు మురళీకృష్ణను అరెస్ట్ చేసి స్టేషన్‌కి తరలించారు. మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సిఐ, ఎస్ఐతో మాట్లాడారు. అక్రమంగా ఇసుక దందా మీద చర్యలు తీసుకోవాలని తహశీల్దారుకు, సీఐకి, ఎస్పైకి వినతి పత్రం అందజేశారు. దీనిపై చర్యలు తీసుకోకుంటే లోకాయుక్తకు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కనకాల ప్రసాద్ పాల్గొన్నారు.


అద్దంకి తహశీల్దారుకు టిడిపి వినతి పత్రం

అద్దంకి : వైసీపీ నాయకులు చేస్తున్న ఇసుక దోపిడీపై రెండో రోజు నిరసనలో భాగంగా తహసీల్దార్ జివి సుబ్బారెడ్డి, ఎస్పైకి టిడిపి నేతలు వినతి పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ స్థానిక వైసిపి నేతలు మోదేపల్లి, మణికేశ్వరం, తమ్మవరం, రామాయపాలెం, తిమ్మాయి పాలెం వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు ఇష్టారీతిన చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగిని రామకృష్ణ, పరిటాల రామాంజనేయులు, గోరంట్ల దాసు, పూర్ణ పాల్గొన్నారు.

క్రీడా విజేతలకు బహుమతి ప్రదానం

ప్రజాశక్తి - చీరాల

పేరాల ఆంధ్రరత్న పురపాలక ఉన్నత పాఠశాలలో జరిగిన జయంతి సభలో గిడుగు రామ్మూర్తి పంతులు, హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించారు. గిడుగు రామ్మూర్తి పంతులు గురించి హెచ్ఎం బి సాల్మన్ వివరించారు. విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణరావు, సుందరరామిరెడ్డి, చంద్రశేఖర్, శివవరప్రసాద్, భానుచంద్రమూర్తి, రాజేంద్రప్రసాద్, గాంధీ పాల్గొన్నారు.


రేపల్లె రాధాకృష్ణ స్కూల్‌లో క్రీడా పోటీలు

రేపల్లె : మేజర్ ధ్యాన్‌చంద్ పుట్టినరోజు సందర్భంగా రామకృష్ణ పబ్లిక్ స్కూల్ విద్యాసంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. కరెస్పాండెంట్ కుర్రా అవర్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని అన్నారు. క్రీడాపోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఫుడ్‌కోర్టు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ బలరాం

ఫుడ్ కోర్టు ప్రారంభం

ప్రజాశక్తి - వేటపాలెం : మండలంలోని కొత్తపేట పంచాయితీ రామాపురం జంక్షన్ వద్ద సిరి వెన్నెల ఫుడ్ కోర్టును ఎమ్మెల్యే బలరామ కృష్ణమూర్తి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో చైర్మన్ జంజనం శ్రీనివాస రావు, కట్టా చంద్ర, గుంటూరు మాధవ రావు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పర్చూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై సమరభేరి పోస్టర్‌ను సిపిఎం జిల్లా నాయకులు సిహెచ్ మజుందార్ ఆవిష్కరించారు. ఈనెల 30నుండి సెప్టెంబర్ 4 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సిపిఎం నాయకులు కె శ్రీనివాసరావు, బి చిన్న దాసు, ఎం డేవిడ్, రహీం పాల్గొన్నారు.


బేబికల్పనకు ప్రశంసా పత్రం ఇస్తున్న కలెక్టర్

ఆరోగ్యమిత్రకు అభినందన

ప్రజాశక్తి - నిజాంపట్నం : స్థానిక కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో ఆరోగ్యమిత్రగా పనిచేస్తున్న పసుమర్తి బేబీ కల్పన ఆరోగ్యశ్రీ పథకం నందు ఉత్తమ సేవలను గుర్తించి ఆమెను కలెక్టర్ పి రంజిత్ బాషా మంగళవారం అభినందించారు. ఆమెకు సేవ ఆరోగ్యమిత్ర ప్రశంసాపత్రంతో పాటు రూ.5వేల నగదు బహుమతి అందజేశారు.

ప్రజాశక్తి
7
బుధవారం 30 ఆగస్టు 2023

మెప్మా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వినతి



ఫిర్యాదు చేస్తున్న సిపిఎం నేత మణిలాల్

ప్రజాశక్తి - రేపల్లె

అక్రమంగా రుణాలు తీసుకుని పేద మహిళలను మోసం చేసిన మెప్మా ఆర్పి, ఇతర సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, మోస పోయన పేద మహిళలకు న్యాయం చేయాలని కోరుతూ రేపల్లె మెప్మా సిఏంఏం సుజాతకు మహిళలు, ఐద్వ, సిపిఎం ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. మహిళల పోరాటానికి సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మహిళలు తమకు జరిగినా అన్యాయాన్ని చెప్పుకుంటూ గత వారం రోజులుగా మెప్మా కార్యాలయం, జిల్లా గ్రీవెన్స్ లో కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకువెళ్ళామని తెలిపారు. కానీ స్థానికంగా ఉన్న మెప్మా అదికారులు మాత్రం పట్టించుకోకుండా నిర్లక్షం ఉన్నారని అన్నారు. మెప్మా సిఓ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నామని మోసపోయినా మహిళను పిలిచారు. దీంతో తమకు న్యాయం జరుగుతుందేమోనని పోలీస్ స్టేషన్‌కు వెళ్లారని, ,కానీ ఎటువంటి ఆధారాలు లేకుండా మెప్మా ఆర్పి మాత్రమే మోసం చేసినట్లు కేసు ఇస్తునట్లు మెప్మా సిఓ చెప్పడంతో బాధిత మహిళలు తమ పేర్లతో అస్సలు దొంగ గ్రూపులు, ఏరకంగా ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. ఈ దొంగా గ్రూపుల ఏర్పాటులో భాగస్వామ్యమైన అప్పటి మెప్మా సిబ్బంది, బ్యాంకుల వద్దకు వచ్చి ఆర్పి ముంతాజ్ కుటుంబ సభ్యులు తమ పేర్లతో డబ్బులు డ్రా చేసి తీసుకొని వెళ్ళారని వివరించారు. వాళ్ళందరిపై కేసులు పెట్టాలని సిఓని గట్టిగా ప్రశ్నించారు. ఉన్నతాధికారులతో చర్చించి కేసు పెడతానని స్టేషన్ నుండి వెనుదిరిగి వెళ్లారంటే మోసం చేసిన మెప్మా సిబ్బందిని రక్షించడమేని మహిళలు ఆరోపించారు. దీంతో మహిళలు మెప్మా కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. అక్రమాలకు పాల్పడ్డవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తమ పేర్లతో తీసుకున్న రుణాలు చెల్లించి బ్యాంకులో క్లోస్ చేయాలని మెప్మా మేనేజర్ సుజాతకు వినతిపత్రం అందజేశారు. మహిళలే కదా అని నిర్లక్ష్యం చేస్తే ఆందోళన ఉధ్రుతం చేస్తామని మణిలాల్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా పట్టణ అధ్యక్షులు షేక్ జహీదా, కార్యదర్శి షేక్ ఆశ, మహిళలు షబానా సుల్తానా, గౌసే, నాంచారమ్మ పాల్గొన్నారు.

గడపగడపకూ ఆమంచి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పధకాల అమలు, ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కరానికే గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు మాజీ ఎమ్మెల్యే, పర్చూరు వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణ మోహన్ అన్నారు. మార్టూరు గొట్టిపాటి హనుమంతరావు కాలనీ, ఆది జాంబవ కాలనిలో ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మతో కలిసి గడప గడప పర్య టించారు. ప్రజల సమస్యల పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మార్టూరు సర్పంచ్ సుమితా భాయి, రాజానాయక్, ఎంపీపీ భూక్యా శాంతి భాయ్, బాబు నాయక్, గర్నెపూడి రవిచందు, వక్ఫ్ బోర్డు జిల్లా కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి, వైసిపి మండల కన్వీనర్ పటాన్ కాలేషా వలి, ఉపసర్పంచ్ కాకోలు రామారావు, కాకోలు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తకు నివాళి

ప్రజాశక్తి - భట్టిప్రోలు : వేమూరు మండలం వెల్లబాడు గ్రామానికి చెందిన వెల్లబాటి సామ్యూల్ (70) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు పూలమాల వేసి నివాళు లర్పించారు. అదే గ్రామానికి చెందిన పాస్టర్ కొత్తపల్లి అబ్రహం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. వేమూరు మండలం బూతుమిల్లి గ్రామానికి చెందిన చుక్కపల్లి గాంధీ (73) అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృత దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన వెంట వేమూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు ఉన్నారు.

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - భట్టిప్రోలు : ఈనెల 11న అమలాపురంలో జరిగిన సున్నా వడ్డీ విడుదల సభలో సిఎం జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ క్రాంతి పదంలో పనిచేస్తున్న సిబ్బందికి 23శాతం ఫిట్మెంట్ ప్రకటించడం పట్ల స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సమైక్య ఆధ్వర్యంలో సిఎం జగన్, మంత్రి మెరుగు నాగార్జున చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం చేశారు. ఫిట్‌మెంట్ ప్రకటించడం అభినందనీయమని ఎంపీపీ డివి లలిత కుమారి, జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కర్ అన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కె పిచ్చయ్యశాస్త్రి, ఏటీఎం శ్రీమన్నారాయణ, నాయకులు బాలాజీ మల్లేశ్వరరావు, కుందేటి రమేష్, సీసీలు, యానిమేటర్లు ఉన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఉమ్మడి కృషి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

విద్యుత్ వినియోగదారులు, రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులు ఉమ్మడిగా కృషి చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యుత్ ఎస్ఇ కె సత్యనారాయణ కోరారు. స్థానిక ఇంటూరి ఫంక్షన్ హాలులో మార్టూరు సబ్ డివిజన్ పరిధిలోని 4మండలాల అధికారులు, సిబ్బందితో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విద్యుత్ బిల్లుల వసూళ్లు, సమస్యలు, పరిష్కారాలు గురించి సమీక్షించారు. బిల్లుల వసూళ్ళలో యద్దనపూడి అధికారులు ముందంజలో ఉండగా సంతమాగులూరు, బల్లికురవ, మార్టూరు మండలాల సిబ్బంది పని తీరు మెరుగు పర్చుకోవాలని అన్నారు. లేకుంటే శాఖాపరమైన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. త్వరలో ఏఈలు, లైన్ మెన్ల ఖాళీలను భర్తీ చేసి పని ఒత్తిడి తగ్గిస్తామని అన్నారు. మార్టూరు ఏఈగా పనిచేసిన ఎన్ శ్రీనివాసరావు అవకతవకలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి డీఈ నల్లూరి మస్తానరావు, మార్టూరు డిప్యూటీ డీఈ మొవ్వా సురేంద్రబాబు, ఏఈలు కిరణ్, దీపక్, సురేష్, శ్రీనివాసరావు, జెఈ హనుమంతరావు పాల్గొన్నారు.

వైద్యసేవలు అభినందనీయం: కరణం



హాస్పిటల్ సందర్శించిన ఎంఎల్ఎ బలరాం

ప్రజశక్తి - చీరాల

పేద, మధ్యతరగతి ప్రజలకు ఆధునిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన నాగరత్న హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ సెంటర్ అండ్ మెటర్నిటీ సెంటర్ ఎండి డాక్టర్ యార్లగడ్డ అనిల్ చౌదరి, డాక్టర్ యార్లగడ్డ అంజలి వైద్య సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని శాంతి థియేటర్ రోడ్డులో అత్యాధునిక పరికరాలతో అన్ని వసతులతో నూతనంగా నిర్మించిన భవనం ప్రారంభించుకున్న సందర్భంగా ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర వైద్య సేవలకు గుంటూరు, విజయవాడ వంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండానే ఆధునిక వైద్యం అందు బాటులోకి తేవడం అభినందనీయమని అన్నారు. హాస్పిటల్ భవనంలోని పలు విభాగాలను ఆయన పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిం చాలని సూచించారు. ఆయన వెంట చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, కట్ట చంద్ర, గుంటూరు మాధవరావు పాల్గొన్నారు.

మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులు



మహనీయుల వేషధారణలో చిన్నారులు

ప్రజాశక్తి - అద్దంకి

బొమ్మనంపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో సిహెచ్‌వి శ్రీనివాసమూర్తి అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జ్యోతి శ్రీమన్నారాయణమూర్తి, ఉపాధ్యాయులు ఎస్ నాగేశ్వరరావు, కోవి శ్రీనివాసరావు, వెంకటరావు, ఎం శ్రీనివాసరావు, దాణా నాగేశ్వరరావు, శంకరరావు, పిఇటి హనుమంతరావు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : తెలుగు వాడుక బాషనే రాతభాషాగా మార్చేందుకు విషే కృషి చేసిన వ్యక్తి గిడుగు రామమూర్తి పంతులని ఇంకొల్లు ఆదర్శ హైస్కూరు కరస్పాండెంట్ తోటకూర విజయభాస్కర్ అన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్ర్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. స్థానిక విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించినారు. గిడుగు చిత్రపటానికి పుష్పాంజలు ఘటించినారు. తెలుగు ఉపాధ్యాయుడు బండారు అనిల్ కుమార్ గిడుగు జీవితాన్ని వివరించారు. వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు.

చీరాల : తెలుగు బాష గొప్పతనాన్ని తెలియజెప్పిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులని తెలుగు బాషా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల బ్రహ్మారెడ్డి, గోర్పుని శివప్రసాదరావు పేర్కొన్నారు. తెలుగు భాషాదినోత్సవంలో భాగి కృష్ణమూర్తి, వడలి రాధాకృష్ణమూర్తి, కోడూరి ఏకాంబరేశ్వరబాబు, వంగర శ్రీధర్, శివకుమార్, ప్రసాదరావు, చుండూరి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తాం

ప్రజాశక్తి - పర్చూరు

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తామని జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారుల తో మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్వోలు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పని చేయాలని సూచించారు. యదార్థంగా ఉన్న ఓట్లను తొలగించే ప్రసక్తి లేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఎన్నికల్లో తమ ఓటు హక్కుని వినియో గించుకోవచ్చని తెలిపారు. నియోజక వర్గంలో నకిలీ ఓట్లు ఉన్నాయని ఇటీవల కొందరు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసు కెళ్ళడంతో విచారణ అధికారిని నియమిం చారు. అందులో భాగంగా ఆయన వివిధ పార్టీల నాయకులు, అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇఆర్ఓ వెంకట నారాయణ, తహశీల్దార్ సంధ్యశ్రీ, పాల్గొన్నారు.



జర్నలిజంలో గోల్డ్‌మెడల్ పట్టా అందుకుంటున్న వెంకటలక్ష్మి

ఎంఏ జర్నలిజంలో గోల్డ్ మెడల్

ప్రజాశక్తి - వేటపాలెం : మండలంలోని కొత్తపేటకు చెందిన ఆనాల ఆది వెంకటలక్ష్మి సాయిరాం అనే మహిళకు ఎంఏ మాస్ కమ్యూనికేషన్స్, జర్నలిజంలో గోల్డ్ మెడల్‌ను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ 39, 40 వార్షిక స్నాతకోత్సవ సందర్భంగా మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో పూర్వ సుప్రీంకోర్టు న్యాయమూర్తి అబ్దుల్ నజీర్, రామన్ మెగసెసే అవార్డు గ్రహీత, ప్రత్యేక సంపాదకులు పాలగుమ్మి సాయినాథ్, ఆచార్య గణేషన్ కన్నాభిరాన్, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, యూనివర్సిటీ ఆచార్య రాజశేఖర్ పట్టేటి వంటి మహారధుల చేతుల మీదుగా అందుకున్నారు. గోల్డ్‌మెడ్ అందుకున్న ఆదివెంటలక్ష్మిని కుటుంబ సభ్యులు అభినందించారు.



విద్యార్థికి స్కూల్ ఫీజు అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్ : తెలుగు భాషా దినోత్సవం, గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా పేద విద్యార్థికి రోటరీ క్లబ్ సభ్యులు ఆపన్న హస్తం అందించారు. మార్టూరు శ్రీ శ్రీనివాస హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న చిమ్మిరిబండ గ్రామానికి చెందిన దుడ్డు ప్రేమ్ చంద్ తండ్రి చనిపోవడంతో చదివించలేని పరిస్థితిలో ఉన్నారు. అదే స్కూల్‌లో తెలుగు దినోత్సవం వేడుకలు జరపడానికి వచ్చిన రోటరీ అధ్యక్షలు తాళ్లూరి సాంబ శివరావు, అయన కుమారులు తాళ్లూరి శాంతేశ్వర ధర్మతేజ, వెంకట శివ భరత్ విద్యార్థి పరిస్థితి చూసి చలించి అక్కడికక్కడే విద్యార్థి ఫీజుకు అవసరమైన రూ.23వేలు చెక్కు రూపంలో పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఆ విద్యార్థి ఎంత వరకు చదువుకుంటే ఆ మొత్తం ఖర్చుని తామే భరిస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థుల మధ్య గిడుగు రామ్మూర్తి జయంతి నిర్వహించారు.

దాడి చేశారని చెప్పడం బాధాకరం

ప్రజాశక్తి - నగరం : మండలంలోని ధూళిపూడి గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి విలేకరిపై దాడి చేశారని చెప్పటం బాధాకరమని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. తన కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దూళిపూడి గ్రామంలో తూర్పు బందేలవారిపాలెంలో వర్షం నీటిని తొలగించాలని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువస్తే అప్పుడే గ్రామంలో సైడ్ కాలువలు తవ్వించి సమస్యను పరిష్కరించామన్నారు. ఎస్సీ కాలనీలో తిరుగుతున్న సమయంలో ఆంధ్రజ్యోతి విలేఖరి ఎస్సీ సామాజిక వర్గం పట్ల దురుసుగా ప్రవర్తించి, దుర్భాషలాడటంతో అక్కడ జరిగిన గొడవ తమ దృష్టికి వచ్చింది అన్నారు. ఆ సంఘటనను కులాలు, పార్టీల మధ్య చిచ్చుపెట్టే విధంగా తప్పుడు కథనాలు సృష్టించి తనపై, మోపిదేవి వెంకటరమణరావుపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం సమంజసం కాదన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక అసత్య ఆరోపణలు చేయడం టిడిపి వక్రబుద్ధికి నిదర్శనం అన్నారు. ఈ సంఘటనపై పోలీసులు విచారించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటారని అన్నారు. సమావేశంలో సర్పంచ్ కె హేమామృతం, ఆనంద్, ఆరుంబాక బాబురావు, మద్ది రాఘవేంద్ర, నన్నేబొమ్మలు, దాసు, ఇంకొల్లు ప్రసాదు పాల్గొన్నారు.

ప్రజల మన్ననలు పొందేలా

పోలీసులు విధులు నిర్వర్తించాలి

ఎస్‌పి మల్లికగర్గ్ సూచన

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్


ప్రజల మన్ననలు పొందేలా పోలీసులు విధులు నిర్వర్తిస్తూ.. అందరికీ అందుబాటులో ఉండాలని ఎస్పీ మలికగర్గ్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మార్కాపురం గ్రామీణ పోలీస్‌స్టేషన్‌ను ఆమె తనిఖీ చేశారు. ముందుగా మార్కాపురం గ్రామీణ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ, శిక్షణ ఐపీఎస్ అధికారి అంకిత సురాన, వారి సిబ్బంది నుండి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్టేషన్ ఆవరణని, స్టేషన్‌లోని వివిధ రూములను, లాకప్, రిసెప్షన్ కౌంటర్‌ను పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, బాధితులతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకోవాలన్నారు. వాటిని చట్ట పరిధిలో పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించి నిరంతరం వాటిపై పర్యవేక్షణ ఉండాలన్నారు. చెప్పారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. ప్రజల కోసమే పోలీసులు పనిచేస్తున్నారని చెప్పారు. మార్కాపురం గ్రామీణ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పని తీరు భేషుగ్గా ఉందని అన్నారు. సెల్‌ఫోన్లు పోయినప్పుడు దొంగతనానికి గురైనప్పుడు సిఈఐఆర్ నూతన అప్లికేషన్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిఎస్పీ వీర రాఘవరెడ్డి, ఎస్‌బి డీఎస్పీ బి.మరియదాసు, మార్కాపురం సిఐ బీమానాయక్, మార్కాపురం గ్రామీణ, పట్టణ ఎస్‌ఐలు ఎం.వెంకటేశ్వరనాయక్, ఎ.శశికుమార్, ఎం.సువర్ణ, కృష్ణుడు, ఎఎస్‌ఐలు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఎస్‌పి మల్లికగర్గ్

విజయసాయిరెడ్డి పర్యటన వాయిదా

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో



వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి పర్యటన హఠాత్తుగా వాయిదా పడింది. ఈ నెల 30, 31 తేదీల్లో ఆయన జిల్లా నేతలతో భేటీలు, నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించాల్సి ఉంది. అందుకు తగ్గ షెడ్యూల్ నాలుగురోజుల క్రితమే విడుదల చేశారు. మంత్రి సురేష్ మొదలు ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు, సమన్వయకర్తలు, జడ్పీఛైర్మన్, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలకు సమయం కేటాయించారు. అందరూ విజయసాయిరెడ్డితో భేటీకి సన్నద్ధమయ్యేందుకు తమ నియోజకవర్గాల్లో పరిస్థితులపై నివేదికలతో సిద్ధంగా ఉన్నారు. మంగళవారం నాడు హఠాత్తుగా విజయసాయిరెడ్డి పర్యటన వాయిదా పడిందని నేతలకు సమాచారం అందించారు.

టిటిడి పాలకమండలి సభ్యుడిగా నేడు శిద్దా సుధీర్ ప్రమాణం

ప్రజాశక్తి-ఒంగోలు



తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా ఎంపికైన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తనయుడు శిద్దా సుధీర్‌బాబు బుధవారం నాడు తిరుమలలో ప్రమాణం చేయనున్నారు. ఆయన కుటుంబసభ్యులతో తిరుమలకు చేరుకున్నారు. పాలకమండలి సభ్యుడిగా ఆయనతో టిటిడి అధికారులు ప్రమాణం చేయించనున్నారు.